క్లుప్తంగా

అంగరంగ వైభవంగా అయ్యప్ప పడిపూజ



కొరిటిపాడు(గుంటూరు): వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం ఆవరణలో దేవస్థానం కమిటీ, మిర్చి ఫ్యామిలీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా అయ్యప్ప పడిపూజ నిర్వహించారు. వేలాది మంది స్వాములతో ఉత్సవం ఆద్యంతం కనుల పండువలా జరిగింది. పూజల్లో ప్రభుత్వ విప్, ఆలయ కమిటీ వ్యవస్థాపకులు లేళ్ల అప్పిరెడ్డి, క్రేన్ సంస్థల అధినేత గ్రంధి కాంతారావు, రామచంద్ర ఫర్నీచర్స్ అధినేత సుబ్బారావు, బాల మణికంఠ సేవా సమితి సత్యనారాయణ రెడ్డి, వరసిద్ధి వినాయక దేవస్థానం ఆలయ కమిటీ నిర్వాహకులు, మిర్చి ఫ్యామిలీ మెంబర్స్ పాల్గొన్నారు.

ఆర్టీసీ ప్రయాణికులకు బహుమతులు



పాత గుంటూరు: ఆర్టీసీలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలతో పాటు, బహుమతులు అందిస్తున్నట్లు గుంటూరు– 2 డిపో మేనేజర్ అబ్దుల్ సలామ్ తెలిపారు. డిపో పరిధిలోని బస్సులలో ప్రయాణించి, లక్కీ డిప్ బాక్స్‌లో వేసిన టిక్కెట్లను డ్రా తీసి గురువారం ప్రయాణికులకు బహుమతులు అందజేశారు. గొడవర్రుకు చెందిన షర్మిలకు మొదటి బహుమతి, చేబ్రోలుకు చెందిన శ్రీదేవికి రెండో బహుమతిని అబ్దుల్ సలామ్ అందించారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



నెహ్రూనగర్: క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ ఆచరణీయమని మెప్మా పీడీ వెంకట నారాయణ పేర్కొన్నారు. మెప్మా కార్యాలయంలో గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు నడిచిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని తెలిపారు. ఇతరులపై ప్రేమ, శాంతి, కరుణ కలిగి ఉండాలని సూచించారు. ముందుగా కేకు కట్ చేసి, అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, సీఎంఎం, సీవోలు పాల్గొన్నారు.

యంగ్ మెన్ క్రిస్టియన్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ....

గుంటూరు నగరంలోని అమరావతి రోడ్డు ఆలా హాస్పిటల్ వద్ద యంగ్ మెన్ క్రిస్టియన్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వృద్ధులకు నూతన వస్త్రాలు బహూకరణతో పాటు అన్నదానం చేశారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ చిన్నం డేవిడ్ విలియమ్స్ మాట్లాడుతూ వేళాంగిణి నగర్, కొండయ్య కాలనీ, పోస్టల్ కాలనీ, భరత్ పేట, పొట్టి శ్రీరాములు నగర్ యూత్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ సభ్యులు పెండెం వెంకటేశ్వర్లు, బోరుగడ్డ పాల్ ప్రదీప్, తాడిగిరి రాజు, గేరా సునీల్ కుమార్, పసుమర్తి డానియల్ రత్నరాజు, దాసరి ప్రవీణ్ పాల్గొన్నారు.

ఖాతాదారుల శ్రేయస్సే ఏలూరి బ్యాంక్ లక్ష్యం



నగరంపాలెం: ఖాతాదారుల శ్రేయస్సే తమ లక్ష్యమని ఏలూరి బ్యాంక్ ముఖ్య శాఖాధికారి ఎస్.సీతారామాంజనేయులు తెలిపారు. ఈ ఏడాది ఆరు నెలల వ్యవధిలో బ్యాంక్ వ్యాపారం రూ.58 కోట్ల నుంచి రూ.68 కోట్ల వరకు పెరిగిందని పేర్కొన్నారు. బ్రాడీపేటలోని బ్యాంక్ శాఖ కార్యాలయంలో గురువారం ఖాతాదారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండేళ్లుగా ఖాతాదారులకు డిజిటల్ సేవల్ని అందిస్తున్నట్లు చెప్పారు. అనంతరం బ్యాంక్ అందిస్తున్న పలు సేవల్ని ఆయన వివరించారు. ఖాతాదారుల సందేహాల్ని నివృత్తి చేశారు. సమావేశంలో ముఖ్య కార్య నిర్వహణాధికారి టి.శ్రీనివాస్, ఏజీఎం సీహెచ్.శంకర్రావు, ఖాతాదారులు పాల్గొన్నారు.

పండగలా సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు

- నగరమంతటా సందడి వాతావరణం
- పలుచోట్ల కేక్ కటింగ్‌లు
- నేతల్లో ఉత్సాహం, ఆనందం

నెహ్రూనగర్: వాడవాడలా పండుగ వాతావరణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని అభిమానులు నిర్వహించి, ఆయనపై ప్రేమను వ్యక్తపరచడం అభినందనీయమని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు తెలిపారు. సీఎం జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని 20వ డివిజన్ సంపత్ నగర్‌లోని మేయర్ క్యాంపు కార్యాలయం వద్ద గురువారం వేడుకలు నిర్వహించారు. మేయర్ కావటి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో జనరంజకమైన పాలన సాగుతుందని, పేదలకు, అర్హులైన ప్రతి ఒక్కరికీ కుల, మత,పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వై.ఎస్. జగన్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ నిమ్మల వెంకట రమణ, సాదు ఉమామహేశ్వరి , గేదెల నాగరంగమణి ,తేలుకుట్ల హనుమాయమ్మ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గులాం రసూల్, డివిజన్ అధ్యక్షులు కంతేటి శ్యాం శేఖర్, ఖాజా మొహిద్దీన్ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో వేడుకలు

పాత గుంటూరు: స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో వైఎస్సార్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజుతో పాటు సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చల్లా చంద్రయ్య పాల్గొన్నారు. సీఎం జగన్ జన్మదినం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. డీపీటీవోలు రవికాంత్, శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏపీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం చారిత్రాత్మకమని తెలిపారు. ఈ ఘనత మన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. కార్యక్రమంలో డెప్యూటీ సీఎంఈ నర్రా శ్రీనివాసరావు, పీవో మాలతీ, యూనియన్ రీజనల్ అధ్యక్షుడు వై.వి.రావు, కార్యదర్శి జయరావు, సిబ్బంది పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో నర్సింగ్ సిబ్బంది రక్తదానం

గుంటూరు మెడికల్: జీజీహెచ్‌లో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నర్సింగ్ సిబ్బంది 50 మందితో పాటు పీజీ వైద్య విద్యార్థులు, వైఎస్సార్ సీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో పలువురు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన సిబ్బందిని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని ప్రత్యేకంగా అభినందించారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్ ప్రశంసా పత్రాలు అందజేశారు.



కేక్ కట్ చేస్తున్న మేయర్ కావటి మనోహర్‌నాయుడు, పార్టీ నేతలు

విద్య, వైద్య రంగాలకు సీఎం అధిక ప్రాధాన్యత

నెహ్రూనగర్: రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు 7వ వార్డ్ మాయాబజార్‌లో గుంటూరు నగరపాలక సంస్థ డెప్యూటీ మేయర్ షేక్ సజీల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పర్వేజ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా సజీల మాట్లాడుతూ సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో డాక్టర్ ఫరూక్ పర్వేజ్, డాక్టర్ దరియా హుస్సేన్, స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ షేక్ షౌకత్, వక్ఫ్ జిల్లా మాజీ అధ్యక్షుడు అలీ పాల్గొన్నారు.

ఏఎన్‌యూలో...

ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు రోజు వేడుకలు గురువారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో వైస్సార్ సీపీ విద్యార్థి, ఉద్యోగ, పరిశోధక, సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేడకలకు రెక్టార్ ఆచార్య పి. వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి. కరుణ ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఏఎన్‌యూ దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ డాక్టర్ బి. నాగరాజు మాట్లాడుతూ సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలతో పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నారని తెలిపారు. యూనివర్సిటీ విద్యార్థులకు విద్యా దీవెన , వసతి దీవెన ఇచ్చి ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల్ని ఎంతో ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. వేడుకల్లో ప్రిన్సిపాల్స్ ఆచార్య సీహెచ్. స్వరూపరాణి, ఆచార్య పి. సిద్ధయ్య, పరీక్షల కో–ఆర్డినేటర్ ఆచార్య ఎల్. ఉదయకుమార్, వికాస అధ్యక్షుడు టి. అనిల్ కుమార్, వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగ నాయకులు సునీల్ కుమార్, చరణ్, ఫణి, కల్యాణ్, పలువురు అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న డెప్యూటీ మేయర్ షేక్ సజీల



కేక్ కట్ చేస్తున్న రెక్టార్ వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ కరుణ తదితరులు



జీడీసీసీ బ్యాంక్‌లో కేక్ కట్ చేస్తున్న చైర్మన్ లాలుపురం రాము తదితరులు



కేక్ కట్ చేస్తున్న మిర్చి యార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ

డైనమిక్ లీడర్ సీఎం జగన్

కొరిటిపాడు(గుంటూరు): ప్రజా సంక్షేమం, రాష్ట్ర ప్రగతే ధ్యేయంగా ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి పరిపక్వత కలిగిన డైనమిక్ లీడర్‌గా సుపరిపాలన అందిస్తున్నారని గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్(జీడీసీసీబీ) చైర్మన్ లాలుపురం రాము కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల్ని బ్రాడీపేటలోని బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేశారు. అనంతరం బ్యాంక్ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో బ్యాంక్ సీఈవో టి.కృష్ణవేణి, జీఎంలు అజయ్‌కుమార్, ఫణి, మాధవి, కె.బాలాజీ, బ్యాంక్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

మిర్చి యార్డులో...

సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా యార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు.రానున్న ఎన్నికల్లో ఆయనకు ప్రజలందరూ తోడుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్, యార్డు ఇన్‌చార్జి సెక్రటరీ కాకుమాను శ్రీనివాసరావు, యార్డు అదనపు సెక్రటరీలు శివారెడ్డి, సుబ్రహ్మణ్యం, దిగుమతి వ్యాపారుల అసోసియేషన్ అధ్యక్షుడు లేళ్ల పెద్ద అప్పిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



ఆర్టీసీ బస్టాండ్‌లో కేక్ కట్ చేస్తున్న యూనియన్ నేత చంద్రయ్య



రక్తదానం చేసిన సిబ్బందితో డాక్టర్ కిరణ్‌కుమార్

వెలుగుల సూర్యుడు సీఎం జగన్



భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థి విభాగం నేతలు

పట్నంబజారు: విచ్ఛిన్న రాజకీయాలతో రాష్ట్రమంతటా అలుముకున్న అంధకారాన్ని చీల్చుకుంటూ జనం కోసం వచ్చిన వెలుగుల సూర్యుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య అన్నారు. సీఎం జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో గురువారం గుంటూరులో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. బృందావన్ గార్డెన్స్‌లోని ప్రభుత్వ విప్ లేళ్ల అప్పిరెడ్డి కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ నగరంలోని అన్ని ప్రధాన కూడళ్ల మీదుగా సాగింది. ఈ సందర్భంగా హ్యాపీ బర్త్ డే జగనన్న.. జగన్ సార్ వన్స్ మోర్.. అనే నినాదాలతో గుంటూరు హోరెత్తింది. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ జన హితాన్ని కాంక్షిస్తూ... జన సమ్మతితో జగనన్న వేసే ప్రతి అడుగు కడుపేదల కన్నీటికి విముక్తి మార్గమని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ రథసారథిగా.. నిత్య ప్రజా సేవకుడిగా.. జనం గుండెల్లోనే జగన్ నేరుగా కొలువయ్యారని కొనియాడారు. జగన్ అనే పేరు వినగానే అన్నదాతలకు అభయం దక్కుతుందని.. పేదవాడికి కొండంత అండ లభిస్తుందని.. కార్మికుడి గుండెకు బలం వస్తుందని.. మహిళల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుందని.. విద్యార్థి యువజనులకు తమ బంగారు భవిష్యత్తు కనిపిస్తుందని తెలిపారు. అనంతరం విద్యార్థులంతా భారీ ర్యాలీగా తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయం చేరుకుని అక్కడ జరిగిన సీఎం జగన్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో రక్తదానం చేశారు.

ప్రతి ఇంటికీ 'సంక్షేమ' వెలుగులు తెచ్చిన జగనన్న



కొరిటిపాడు సెంటర్‌లో కేక్ కట్ చేస్తున్న మంత్రి విడదల రజిని, శాసనమండలి విప్ లేళ్ల అప్పిరెడ్డి

మంత్రి విడదల రజిని

పట్నంబజారు: రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించుకోవడం సంతోషదాయకమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని చెప్పారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని కొరిటిపాడులో కార్పొరేటర్ వంగల హేమలత, వైఎస్సార్ సీపీ నేత వంగల వలివీరారెడ్డి ఆధ్వర్యంలో గురువారం జరిగిన సీఎం వై.ఎస్.జగన్ జన్మదిన వేడుకల్లో మంత్రి విడదల రజిని, శాసనమండలి విప్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా మంత్రి రజిని మాట్లాడుతూ సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికీ వెలుగులు తీసుకొచ్చిన ఘనత సీఎం వై.ఎస్.జగన్‌కే దక్కుతోందన్నారు. పరిపాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం ద్వారా గడప గడపకు సంబరాలను చేరువ చేశారని తెలిపారు. జగనన్న పరిపాలన మొదలు పెట్టిన నాటి నుంచి వారానికో కొత్త సంవత్సర కాంతులు ప్రజలకు అందేలా చూస్తున్నారని చెప్పారు. ప్రతి పేదవాడి జీవితంలో వెలుగులు నింపేలా ఆయన పాలన కొనసాగుతోందని వివరించారు. శాసనమండలి విప్ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా సీఎం జగన్ ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన చేస్తున్నారని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేయడంతోపాటు, చెప్పని మరెన్నో పథకాలు సైతం ప్రజలకు చేరువ చేశారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో సైతం మరోమారు జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో డెప్యూటీ మేయర్ షేక్ సజిల, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ మందపాటి శేషగిరిరావు, పార్టీ యువజన నేత చంద్రగిరి ధీరజ్, పార్టీ నేతలు, అనుబంధ విభాగాల నేతలు, పలు కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ముస్తఫా కార్యాలయంలో భారీగా వేడుకలు

పట్నంబజారు: రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్ ముస్తఫా, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నూరిఫాతిమా ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. బ్రహ్మానందరెడ్డి స్టేడియం సమీపంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో భారీ కేక్‌ను కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం సీఎం జగన్ జన్మదినం సందర్భంగా చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు అందజేసి, కార్యాలయం నుంచి ఆర్కేటీ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్య వరప్రసాద్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, మర్రి రాజశేఖర్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత, ఎమ్మెల్యే ముస్తఫా, నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు, డెప్యూటీ మేయర్ వనమా బాలవజ్రబాబు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నూరిఫాతిమా కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ జనహృదయ నేత జన్మదినాన్ని రాష్ట్ర ప్రజలు తమ కుటుంబ సభ్యుడి పుట్టినరోజులా జరుపుకుంటున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ, గుంటూరు, కృష్ణా జిల్లాల రీజనల్ కో–ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ సంక్షేమ సారథిగా రాష్ట్ర ప్రజల మనస్సుల్లో సీఎం జగన్ సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని చెప్పారు. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పరిపాలన సాగుతోందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మేకతోటి సుచరిత మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు తన వాళ్ళుగా చెప్పుకున్న ఏకైక ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ అని కొనియాడారు. ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్ ముస్తఫా మాట్లాడుతూ నవరత్నాలతో నవశకానికి నాంది పలికారని తెలిపారు. మేయర్ కావటి మనోహర్‌నాయుడు మాట్లాడుతూ సీఎం వై.ఎస్. జగన్ పరిపాలనలో నగర అభివృద్ధి పరుగులు పెడుతోందని చెప్పారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నూరిఫాతిమా మాట్లాడుతూ వాడవాడలా పండుగ వాతావరణంలో సీఎం జగన్ జన్మదినాన్ని నిర్వహించుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ విభాగాల నేతలు, పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు, చైర్మన్లు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న డొక్కా, ఎమ్మెల్యేలు ముస్తఫా, సుచరిత, ఎమ్మెల్సీలు మర్రి, జంగా తదితరులు

యువతకు 'ఆడుదాం ఆంధ్రా' మంచి అవకాశం

నగర కమిషనర్ కీర్తి చేకూరి



అధికారులతో సమావేశమైన కమిషనర్ కీర్తి చేకూరి

నెహ్రూనగర్: క్రీడలపై ఆసక్తి కల్గిన యువతకు ఆడుదాం ఆంధ్రా ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మంచి అవకాశం కల్పిస్తోందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. ఆసక్తి కల వారు అందుబాటులోని వార్డ్ సచివాలయంలో పేరు నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు. తన చాంబర్‌లో గురువారం ఈ నెల 26 నుంచి ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమ నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా ద్వారా 15 ఏళ్ల పైబడి క్రీడలపై ఆసక్తి ఉండి, అవకాశం కోసం ఎదురు చూసే వారికి రాష్ట్ర ప్రభుత్వం మంచి అవకాశం కల్పిస్తోందని చెప్పారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, క్రికెట్, బ్యాడ్మింటన్ విభాగాల్లో గ్రామ, వార్డు సచివాలయాల స్థాయి నుంచి మండల, అసెంబ్లీ నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకూ పోటీల్ని నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రతి సచివాలయం పరిధిలో అన్ని క్రీడాంశాలకు రిజిస్ట్రేషన్ జరిగేలా డెప్యూటీ కమిషనర్లు బాధ్యత తీసుకొని, స్థానిక ప్రజలకు అవగాహన కలిగించాలని కమిషనర్ ఆదేశించారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి సచివాలయాల వారీగా ఏ టీం ఎప్పుడు.. ఎక్కడ పోటీల్లో పాల్గొనాలో ఆయా గ్రౌండ్ లకు మ్యాప్ చేసి రిపోర్ట్ ఇవ్వాలని చెప్పారు. సదరు రిపోర్ట్ మేరకు ప్రజారోగ్య అధికారులు స్పెషల్ శానిటేషన్ పనులు చేపట్టాలని తెలిపారు. ఎంపిక చేసిన గ్రౌండ్‌లో ఇంజినీరింగ్ అధికారులు క్రీడల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఎస్ఈని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా యువతలో క్రీడా నైపుణ్యాల ప్రదర్శనకు వేదికగా ఆడుదాం ఆంధ్రా ఉండేలా చర్యలు తీసుకుంటోందని, విధులు కేటాయించబడిన నోడల్, స్పెషల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధతో క్రీడల విజయవంతానికి కృషి చేయాలని ఆమె సూచించారు. సమావేశంలో అదనపు కమిషనర్ కె.లక్ష్మీశివజ్యోతి, డెప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, కె.రవీంద్ర, ఎస్ఈ సుందరరామిరెడ్డి, సిటీప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంహెచ్‌వో మధుసూదన్, డీఎస్డీవో వెంకటేశ్వరరావు, ఎంఈవో వెంకటేశ్వరరావు, ఈఈలు, ఏసీపీలు, ఎస్ఎస్‌లు పాల్గొన్నారు.

ఇంటిలో చోరీ

పట్నంబజారు: ఇంటి తలుపులు పగులగొట్టి చోరీకి పాల్పడిన ఘటనపై కేసు నమోదైంది. పట్టాభిపురం ఎస్ఐ కృష్ణబాజీ తెలిపిన వివరాల ప్రకారం నలందానగర్‌కు చెందిన షేక్ రేష్మా, కుటుంబ సభ్యులు పని నిమిత్తం ఊరు వెళ్లారు. తిరిగి గురువారం వచ్చి చూసేసరికి ఇంటి తలుపులు పగులగొట్టి ఉండటం గమనించారు. లోపలకు వెళ్లి చూడగా బీరువాలోని 100 గ్రాముల బంగారం, నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అరుణాచలానికి ప్రత్యేక ఆర్టీసీ బస్సులు

పాత గుంటూరు: అరుణాచలంలో డిసెంబర్ 26న పౌర్ణమి సందర్భంగా జరిగే గిరి ప్రదక్షిణ మహోత్సవాలకు గుంటూరు– 2 డిపో నుంచి రెండు ప్రత్యేక హైటెక్ బస్సులు ఏర్పాటు చేసినట్లు మేనేజర్ షేక్ అబ్దుల్ సలామ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 24న రాత్రి 9.15 గంటలకు ఈ రెండు బస్సులు గుంటూరులో బయలుదేరి శ్రీకాళహస్తి, కాణిపాకం, శ్రీ పురం గోల్డెన్ టెంపుల్ దర్శించుకొని 26న ఉదయం అరుణాచలం చేరుకుంటాయని వివరించారు. అరుణాచలేశ్వరుని దర్శించుకొని సాయంత్రం బయలుదేరి డిసెంబర్ 27న ఉదయం గుంటూరు చేరుతాయని పేర్కొన్నారు. ఒక్కో టికెట్ ధర రాను పోనూ రూ. 2420 మాత్రమేనని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. అదనపు సమాచారం కోసం 7382897459 నంబర్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.

ఎస్పీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని లాలాపేట ఎస్‌హెచ్‌ఓకు ఆదేశం

పట్నంబజారు: అవినీతి ఆరోపణల నేపథ్యంలో లాలాపేట పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ మాతంగి శ్రీనివాస్‌ను జిల్లా ఎస్పీ కె.ఆరీఫ్ హాఫీజ్ జిల్లా పోలీసు కార్యాలయం రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల కాలంలో సంపత్‌నగర్‌లో డ్రగ్స్ కలిగి ఉన్న నిందితుడిని పట్టుకున్న కేసులో భారీగా అక్రమ వసూళ్లు జరిగాయని, సదరు ఎస్‌హెచ్‌ఓపై పెద్దఎత్తున ఆరోపణలు వెలువెత్తాయి. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ పూర్తి స్థాయిలో నిఘా వర్గాలతో విచారణ చేయించి వాస్తవమని ధ్రువీకరించినట్లు తెలుస్తోంది. ఈక్రమంలో ఎస్‌హెచ్‌ఓ శ్రీనివాస్‌ను జిల్లా పోలీసు కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశిస్తూ లాలాపేట పీఎస్ ఇన్‌చార్జ్‌గా కొత్తపేట పీఎస్ ఎస్‌హెచ్‌ఓ షేక్ అన్వర్‌బాషాను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. డ్రగ్స్ కేసుతోపాటు, గతంలో సైతం అనేక అవినీతి ఆరోపణలు ఎస్‌హెచ్‌ఓ శ్రీనివాస్‌పై రావడంతో ఎస్‌బీ అధికారులు పూర్తి స్థాయిలో విచారించినట్లు తెలిసింది. ఈక్రమంలోనే ఎస్‌హెచ్‌ఓ శ్రీనివాస్‌ను జిల్లా పోలీసు కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించినట్లు సమాచారం.

దావా సమన్లు

IN THE COURT OF THE I ADDL. SENIOR CIVIL JUDGE :: GUNTUR
O.S. No.271 / 2022

Between:
Munnangi Jojappa. ...Plaintiff
And
Kotapati Narasaiah ...Defendant

To,
Kotapati Narasaiah, S/o. Yerukalaiah, R/o. D.No.19-8-81, Flat No.507, 5th Floor, Srikar Enclave, Etukur Road, Yetukur Bazar, Guntur.

... తే.05-01-2024 ... 10–30 ...
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

యస్. ఏడుకొండలు
వాది తరపు అడ్వకేట్, గుంటూరు. సెల్: 9849373199

శ్రద్ధాంజలి



జననం 28-07-1977 | మరణం 21-12-2023

శ్రీ.శే. కానాల అంజని శ్రీకాంత్‌రెడ్డి గారు
సెక్రటరీ : రెడ్డి జన సేవాసమితి,
వైస్ ప్రెసిడెంట్ : మాస్టర్స్ స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా
మీరు లేరన్నదే మాకు అంతు తెలియదు.. మీ స్మృతులే మాకు చిరకాలపు ఓదార్పు..
మీ జ్ఞాపకాలతో... కుటుంబసభ్యులు

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
(గుంటూరు ఈస్ట్)
90109 57733
Office mail : sakshigntadvt@gmail.com